



మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..

సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం

చిత్తూరు | కడప

శుక్రవారం 17 ఏప్రిల్ 2026




# జగన్ మత్స్యకార భేటీ సక్సెస్ - కాకాణి

**సర్వేపల్లి /వెంకటాచలం (మనసులో మాట) ఏప్రిల్ 16..** జువ్వలదిన్నెలో వైయస్ జగన్ ప్రభంజనం ఎన్ని అడ్డంకులు సృష్టించినా మత్స్యకార భేటీ సక్సెస్ అయిందని :మాజీ మంత్రి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు డా కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు వైయస్సార్‌సీపీ ఆఫీస్‌లో జిల్లా పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జువ్వలదిన్నెను ప్రైవేటుపరం చేస్తే అంగీకరించం మన్నారు

తమిళనాడు బోట్లను విడిచిపెట్టింది ఎవరు? మీ టీడీపీ నేతలు కాదా అని ప్రశ్నించారు.వాస్తవాలు మరిచి మాట్లాడుతున్న మంత్రి ఆనం

సోంపేట కాల్పులప్పుడు మంత్రిగా ఉన్నది మీరు కాదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.జగన్ హయాంలోనే మత్స్యకారులకు లబ్ధి చేకూరిందన్నారు.

నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వేదికగా మాజీ సీఎం శ్రీ వైయస్ జగన్ నిర్వహించిన మత్స్యకార భేటీ అద్భుత విజయం సాధించిందని, ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా గంగపుత్రులు నీరాజనం పట్టారన్నారు. వైయస్.జగన్ పర్యటనకు లభించిన భారీ స్పందన చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపిందన్నారు .

జువ్వలదిన్నెలో జగన్ పర్యటనను అడ్డుకోవడానికి కూటమి ప్రభుత్వం నీచ రాజకీయాలకు పాల్పడిందన్నారు. హెలికాప్టర్ ల్యాండింగ్ అనుమతిని ఆఖరి నిమిషం వరకు పెండింగ్‌లో పెట్టారు. రవాణా శాఖ అధికారులతో వాహనాలను నిలిపివేసి, బారికేడ్లు పెట్టినా జనం ఆగలేదన్నారు. వేట సాగనివ్వమని, పథకాలు ఆపేస్తామని స్థానిక నేతలు మత్స్యకారులను బెదిరించినా, వేలాది గా జనం తరలివచ్చి జగన్‌కి నీరాజనం పట్టారు. అది చూసి ఓర్చుకోలేకనో పచ్చ మీడియా రోత రాతలు రాస్తోందన్నారు. ఆ మీడియాల సర్టిఫికేట్లు మాకవసరం లేదు.

జువ్వలదిన్నెలో జగన్ పర్యటన సందర్భంగా జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు గర్హనీయం. 2011లో సోంపేట మత్స్యకారులపై కాల్పులు జరిగినప్పుడు ఆనం మంత్రిగా ఉన్నారు. ఆ విషయం ఆయన మర్చిపోయినట్లు ఉన్నారు. మత్స్యకారుల రక్త చరిత్ర జగన్‌ది కాదు. మీ హయాంలో జరిగిన కాల్పులది. సోంపేటలో థర్మల్ ప్లాంట్ వద్దు అన్నదే వైయస్ జగన్. కానీ, మీరు మాత్రం అన్నీ మర్చిపోయారు. చంద్రబాబులా మతిమరుపుతో మాట్లాడుతున్నారు. ఇంకా తమ ప్రాంతానికి వచ్చి, తమ వలలు తెంపి చేపలు వేటాడుతున్న పొరుగు రాష్ట్ర మెకనైజ్డ్ బోట్లను స్థానిక మత్స్యకారలు స్వాధీనం చేసుకుంటే, వాటిని విడిచిపెట్టింది టీడీపీ నేతలు. ఈ విషయం ఆనంకు తెలియదా అన్నారు. జువ్వలదిన్నె హార్బర్ పనులు వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే 201924 మధ్య జరిగాయి. అందుకే ఇకనైనా వాస్తవాలు మాట్లాడాలని, అదేపనిగా అబద్దాలు వల్లె వేయొద్దని ఆయనఆనంకు హితవు చెప్పారు. డిఫెన్స్ అకాడమీకి జువ్వలదిన్నె భూమి ఇవ్వడం తప్పు అన్నారు. అనంతరం

:పి.చంద్రశేఖర్‌రెడ్డి. ఎమ్మెల్సీ. మాట్లాడుతూ మత్స్యకారులకు తోడుగా నిల్చేలా జగన్ 10 పిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టారు. ఆయన ఏ మంచి పని చేసినా కూటమి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసే పనిలో పడిందన్నారు. ఆ దిశలోనే జువ్వలదిన్నె హార్బర్‌కు చెందిన భూమిని ఒక ప్రైవేటు డిఫెన్స్ అకాడమీకి ఇవ్వడం దారుణ మన్నారు. మరో చోట భూమి ఇచ్చే అవకాశం ఉన్నా ఫిషింగ్ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ భూమి కేటాయించం సరే ఇది కాదన్నారు..

మత్స్యకారులకు రూ.10 వేలు ఇచ్చిన ఘనత జగన్‌దని తెలిపారు..

తమిళనాడు ప్రభుత్వం అక్కడి మత్స్యకారులకు రూ.5 వేలు ఇస్తోందని సూళ్లూరుపేటలో మత్స్యకారులు చెప్పగా, తాము అధికారంలోకి వస్తే, రూ.10 వేలు ఇస్తామని జగన్ హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి రాగానే మాట నిలబెట్టుకున్నారు. మత్స్యకార భరోసా కింద వారికి ఆర్థిక సాయం అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు.

. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్ రెడ్డి, కావలి నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య. , నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జి ఆనం విజయకుమార్ రెడ్డి, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితతో పాల్గొన్నారు.



## గిరిజనుల అభ్యున్నతి

# ప్రతి ఒక్కరి బాధ్యత

## - సోమిరెడ్డి

- ప్రతి బిడ్డ బడికి వచ్చేలా చైతన్యం తేవాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందిలి
- గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు, చేసిన కార్యక్రమాలకు రూ.46.5 కోట్ల సీఎస్ఆర్ నిధులు
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరిన్ని నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం
- సీఎస్ఆర్ నిధులతో సహకరిస్తున్న ప్రతి కంపెనీకి ధన్యవాదములు

మిగతా 4



## ధర్మవరం లో కంటి వెలుగుల

# సాఫల్యం..

### - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

**ధర్మవరం ఏప్రిల్ 16 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గంలో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను సమగ్రంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చేపట్టిన చర్యలు స్పష్టమైన ఫలితాలను ఇవ్వడం జరిగిందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉచిత చికిత్స శిబిరాన్ని సందర్శించారు. అనంతరం మరి మాట్లాడుతూ. ముఖ్యంగా కంటి ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న వినూత్న - మిగతా వార్త 4లో



# జనగణన శిక్షణా తరగతులను పరిశీలించిన కలెక్టర్

**చిత్తూరు, ఏప్రిల్ 16 (మనసులో మాట):** జన గణన-2027లో భాగంగా చిత్తూరు సంతపేట పీఎన్సీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మొదటి దశ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల శిక్షణ తరగతులను గురువారం కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. శిక్షణ తరగతులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లతో మాట్లాడారు. శిక్షణలో భాగంగా జనగణన సర్వేపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలన్నారు. మే1వ తేదీ నుంచి నిర్వహించనున్న ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎన్యుమరేటర్లు జన గణన నిర్వహించేటప్పుడు ప్రజలు అడిగే ప్రశ్నలకు, వారి అనుమానాలను నివృత్తి చేసేందుకు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం సేకరించాల్సిన ప్రశ్నలకు సంబంధించి అవగాహన పెంచుకొని, ప్రజల నుంచి సరైన సమాధానాలు తెలుసుకోవాలన్నారు. ఇదే సమయంలో పోర్టల్ లో అందుబాటులో ఉన్న 'స్వీయ గణన' పైన అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఏసీపీ లు నాగేంద్ర, సుభప్రభ, మాస్టర్ ట్రైనర్ సౌందర రాజన్, ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొన్నారు.



## మహిళా సాధికారత

# జగనన్నతోనే సాధ్యం

### - పూజిత

మిగతా 4



### అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో

# అవగాహన సదస్సు, ర్యాలీ

**గూడూరు, మనసులో మాట (ఏప్రిల్ 16):** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు గురువారం నాడు నెల్లూరు జిల్లా గూడూరు అగ్నిమాపక కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మరియు అపార్ట్‌మెంట్‌లలో ఫైర్ సేఫ్టీ డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలోని అగ్నిమాపక, రెస్క్యూ పరికరాలు పనిచేసే విధానాన్ని సిబ్బంది విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై కరపత్రాలను పంపిణీ చేసి, కేంద్రం నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

**అపార్ట్‌మెంట్‌లలో ఫైర్ సేఫ్టీ సూచనలు**

పట్టణంలోని కెఎంకె అపార్ట్‌మెంట్, సాయి రామ్ అపార్ట్‌మెంట్, మరియు పార్క్ అవెన్యూ అపార్ట్‌మెంట్‌లలో అగ్ని మాపక శాఖ కేంద్రాధికారి డి.వి.రమణయ్య నివాసితులకు అగ్ని భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమైన సూచనలు చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో పొరపాటున కూడా లిఫ్ట్‌ను ఉపయోగించకూడదని, మెట్ల మార్గం ద్వారానే సురక్షితంగా కిందికి రావాలని సూచించారు. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ప్రాథమిక దశలోనే గుర్తించి, అందుబాటులో ఉన్న డిసిపి (పొడి రసాయన అగ్నిమాపక యంత్రం ) ఉపయోగించి మంటలను అదుపు చేయవచ్చన్నారు. గ్యాస్ లీక్ అయినప్పుడు భయపడకుండా రెగ్యులేటర్‌ను ఆపివేయాలని, ఎటువంటి ఎలక్ట్రికల్ స్విచ్‌లను ఆన్ లేదా ఆఫ్ చేయకూడదని హెచ్చరించారు. బయటకు వచ్చే మార్గం లేనప్పుడు సెల్లార్ నుండి రోప్ ద్వారా గానీ లేదా గట్టి చీరలను ముడివేసి జాగ్రత్తగా కిందకు దిగవచ్చని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేసుకోవాలని, ప్రమాదాన్ని తొలి దశలోనే గుర్తిస్తే ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. అనంతరం అపార్ట్‌మెంట్ నివాసితులకు అగ్నిమాపక పరికరాలను ఎలా వాడాలో ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక శాఖ అధికారులు విజయ్ కుమార్, ప్రదీప్, శ్రీహరి, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





### గిరిజనుల అభ్యున్నతి

# ప్రతి ఒక్కరి బాధ్యత

## శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

సర్వేపల్లి /వెంకటాచలం ( మనసులో మాట) ఏప్రిల్ 16 గిరిజనుల అభ్యున్నతి ప్రతి ఒక్కరు బాధ్యత అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

లివెంకటాచలం మండలం కురిచెర్లపాడు పంచాయతీ పరిధిలోని నాలుగు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు సంతోషిమాత ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో క్రీడాపరికరాల పంపిణీ సందర్భంగా గురువారం ఆయన



చిన్నారుల కోసం క్రికెట్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్ కిట్లు, స్కిప్పింగ్ రోప్స్, క్యారంబోర్డులు, చెస్ బోర్డులు, స్టోరీ బుక్స్, స్టేషనరీ, సీలింగ్ ఫ్యాన్లు, ప్రొజెక్టర్లు, ప్రింటర్ సంతోషిమాత ఆయిల్ అండ్ ఫాట్స్ కంపెనీ ద్వారా అందజేశారు.

గిరిజన కాలనీ చిన్నారులను అంగన్ వాడీ, స్కూళ్లకు వచ్చేలా సచివాలయ ఉద్యోగులు బాధ్యత తీసుకోవాలన్నారు.

చదువుకుంటే కలిగే ప్రయోజనాల విషయంలో గిరిజనుల్లో చైతన్యం తేవాలన్నారు.పుస్తకాలు, దుస్తులతో పాటు మధ్యాహ్నభోజనం అందుతాయని, తల్లికి వందనం పథకంతో ఒక్కో బిడ్డకు రూ.13 వేలు చొప్పున సాయం అందుతుందని తెలియజేయాలన్నారు వైసీపీ పాలనలో గిరిజనులకు ఆధార్ కార్డు ఇప్పించడంపైనా సచివాలయ ఉద్యోగులు దృష్టి పెట్టలేదన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గ వ్యాప్తంగా 3 వేల మందికి కొత్తగా ఆధార్ కార్డులు ఇప్పించామని తెలిపారు.

కేవలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడమే కాదు..ప్రజల కష్టనష్టాలను తెలుసుకోవాలనే సామాజిక బాధ్యతతోనూ మెలగాలనీ తెలిపారు.

సమాజంలో మనతో సమానంగా పుట్టిన గిరిజనుల అభ్యున్నతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గిరిజనులు, నిరుపేదల కోసం మనం పడుతున్న తాపత్రాయానికి సర్వేపల్లి నియోజకవర్గంలోని కంపెనీల సహకారం కలిసొస్తోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని 143 అంగన్ వాడీ కేంద్రాలకు సౌత్ ఇండియా కంపెనీ టీవీ, గ్యాస్ స్టౌవ్, కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్లు, కుర్చీలు తదితర వస్తువులను అందజేస్తోందన్నారు.సీఎస్ఆర్ నిధుల కోసం ప్రతి కంపెనీకి ప్రత్యేక వినతులు పంపుతున్నాం..సానుకూల స్పందన లభిస్తోందన్నారు చిన్నారుల కోసం ఈ రోజు ఈ కార్యక్రమం చేపట్టిన సంతోషిమాత ఆయిల్ అండ్ ఫ్యాట్స్ కంపెనీకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోషిమాత ఆయిల్ కంపెనీ ప్రతినిధులు ఎంపీడీవో కల్పన టిడిపి మండల అధ్యక్షుడు కట్టమరెడ్డి రాధాకృష్ణారెడ్డి టిడిపి మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం లో కంటి వెలుగుల సాఫల్యం..

– మొదటి పేజీ తరువాయి కార్యక్రమాలు ప్రజల్లో విశేష స్పందన రాబడిందని తెలిపారు. మంత్రి ప్రత్యేక చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో గత పది రోజులుగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు విజయవంతంగా కొనసాగడం గర్వించదగ్గ విషయం అన్నారు. గత పది రోజులుగా నిర్వహించిన కంటి పరీక్షల్లో మొత్తం 1000 మంది రోగులకు స్క్రీనింగ్ నిర్వహించగా, అందులో 396 మందిని కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపికైనట్లు వారు తెలిపారు.

అదనంగా 290 మందిని మెరుగైన వైద్యం కోసం చెన్నై శంకర నేత్రాలయ బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, ఆరు రోజుల పాటు నిరంతరంగా నిర్వహించిన కంటిశుక్లం శస్త్రచికిత్సల్లో మొత్తం 396 మందికి విజయవంతంగా ఆపరేషన్లు నిర్వహించామన్నారు ఈ సేవా కార్యక్రమం ద్వారా మళ్లీ ప్రపంచాన్ని చూడగలిగిన ఆనందంతో పలువురు లబ్ధిదారులు మంత్రి చిత్రపటంపై అపారమైన అభిమానంతో పాలాభిషేకం చేయడం జరిగింది. కంటి వెలుగు అంటే జీవన వెలుగు అనే భావనను ఆచరణలో చూపిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవా భావానికి ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా, గత పది రోజులుగా అంకితభావంతో సేవలందిస్తున్న శంకర నేత్రాలయ వైద్య సిబ్బందిని మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తో పాటు ఎన్డీఏ నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకర నేత్రాలయ సర్జన్ సుజయ్ సర్కార్, సర్జన్ సాకిబ్ ఉమర్, వైద్య సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యం - పూజిత

సర్వేపల్లి/ వెంకటాచలం (మనసులో మాట) ఏప్రిల్ 16మహిళా సాధికారత జగనన్నతోనే సాధ్యమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తెలిపారు. వైఎస్ఆర్సిపి కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ

మహిళా బిల్లుకు వైయస్‌ఆర్‌సీపీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

మహిళలను సాధికారత వైపు నడిపించిన నాయకుడు వైయస్ జగన్ మహిళా రిజర్వేషన్‌పై మాట్లాడే అర్హత జగన్ తర్వాతే ఇతరులకు ఉంటుందన్నారు

మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన ఏకైక నాయకుడు జగన్ అని తెలిపారు



వైయస్‌ఆర్‌సీపీ నిజమైన మహిళా పక్షపాత పార్టీ అని స్పష్టం చేశారు.

– కేబినెట్‌లో కీలక శాఖలు మహిళలకు ఇచ్చిన ప్రభుత్వం జగన్‌దే ముస్లిం మహిళకు శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ పదవి..ఇది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.చీఫ్ సెక్రటరీ, ఎలక్షన్ కమిషనర్‌గా మహిళలను నియమించిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.

స్థానిక సంస్థలు, ఉద్యోగాల్లో మహిళలకు పెద్దపీట వేసి మహిళల హక్కులు, గౌరవం కోసం పనిచేసిన నాయకుడు జగన్ అని ఆమె ప్రశంసించారు.

– మహిళా సాధికారత చరిత్రలో జగన్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు.

– ఆంధ్రప్రదేశ్ మహిళలందరూ జగన్‌కు రుణపడి ఉంటారని పూజిత వ్యాఖ్యానించారు.

# బాలల రక్షణ అందరి బాధ్యత

## -ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి




**చిత్తూరు, ఏప్రిల్ 16 (మనసులో మాట):** బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో గ్రామస్థాయి బాల పరిరక్షణ కమిటీలు కీలక పాత్ర పోషించాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరి పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు కలెక్టరేట్‌లోని డి.ఆర్.డి.ఏ సమావేశ మందిరంలో చిత్తూరు, నగరి డివిజన్ల ఐసీడీఎస్ సిబ్బందికి 'మిషన్ వాత్సల్య', బాలల రక్షణ చట్టాలపై నిర్వహించిన ఒక రోజు జిల్లా స్థాయి వర్క్‌షాప్‌లో ఆమె మాట్లాడారు. "బాల్యం పౌష్టికాహార లోపం, అక్రమ రవాణా, లైంగిక వేధింపులు వంటి అనేక సమస్యల మధ్య నలుగుతోంది. పసి మొగ్గలు అనాథలుగా, బాల నేరస్తులుగా మారకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ముఖ్యంగా తల్లిదండ్రులు లేని పిల్లల కోసం 'మిషన్ వాత్సల్య' పథకం ఒక గొప్ప ఆసరా. కూటమి ప్రభుత్వం ఈ పథకంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ప్రస్తుతం మూడో విడత దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. గ్రామస్థాయిలో దీనిపై విస్తృత అవగాహన కల్పించాలి." అన్నారు. అలాగే పాఠశాలలు, హాస్టళ్లలో పిల్లల భద్రతకు సంబంధించి జాతీయ బాలల హక్కుల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆమె ఆదేశించారు. శుక్రవారం కుప్పం, పలమనేరు డివిజన్ల అధికారులకు వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటరమణ, చిన్నా రెడ్డి (జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ), మూర్తి (జిల్లా గిరిజన సంక్షేమ అధికారి), శ్రీనివాసులు (ఇన్‌స్పెక్టర్, మహిళా పోలీస్ స్టేషన్), నిర్మల (జిల్లా మిషన్ కోఆర్డినేటర్), లక్ష్మీపతి (జిల్లా ప్రొబేషన్ అధికారి), డా. సుబ్రమణ్యం (జిల్లా బాలల రక్షణ అధికారి), వెంకటేశులు (లీగల్ అధికారి), రాధా రాణి (ప్రొటెక్షన్ అధికారి), నాగమణి (చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్), చందు రాణి (సఖి మేనేజర్), ప్రభ (జిల్లా కోఆర్డినేటర్) పాల్గొన్నారు. అదేవిధంగా చిత్తూరు, నగరి డివిజన్లకు చెందిన సీఆర్‌ఎంపీటీలు, సచివాలయ విద్యా కార్యదర్శులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సీడీపీఓలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే

# కఠిన చర్యలు

**శ్రీరంగరాజపురం, ఏప్రిల్ 16 (మనసులో మాట):** శ్రీరంగరాజపురం మండలం లో బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ మద్యం సేవించి ఆటంకం కలిగించే వారిపై డ్రోన్ ద్వారా నిఘా ఉంచి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ తెలిపారు. మండలం లో అనుమానిత ప్రాంతాల్లో డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా అనుమానితులు తిరుగుతున్న అలాగే గంజాయి సరఫరా చేస్తున్న గంజాయి తాగిన అమ్మిన...9440900692 ఈ నెంబర్ కు తెలియజేయాలని ఎస్సై సుమన్ తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండని పిల్లల వద్ద ద్విచక్ర వాహనాలు నడిపితే నడిపిన వారిపై అలాగే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు అలాగే వేసవికాలం కాబట్టి పిల్లలు సెలవు రోజుల్లో , వాగులు, వంకలు, గుంట లు,చెరువులు వద్దకు వెళ్లకుండా వారి తల్లిదండ్రులు జాగ్రత్తగా పిల్లలను చూసుకోవాలని ఎస్ఐ సుమన్ తెలిపారు.

## వేసవి నాట్య శిక్షణ శిబిరంను

# కళాకారులు సద్వినియోగం చేసుకోండి..

## - మానస నృత్య కళాకేంద్రం గురువు మానస



**ధర్మవరం ఏప్రిల్ 16 (మనసులో మాట)..** పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో రాఘవేంద్ర స్వామి గుడి పక్కన గల మానస నృత్య కళా కేంద్రంలో వేసవి నాట్య శిక్షణ శిబిరము ఏప్రిల్ 27వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు మానస నృత్య కళాకేంద్రం అధ్యక్షులు, అత్యాచార్యులు ఆర్ మానస తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో కూచిపూడి, భరతనాట్యం, కోలాటం, జానపద నృత్యాలు నేర్పబడునని తెలిపారు. చదువుతోపాటు ఇటువంటి నృత్యాలు నేర్చుకోవడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అడ్మిషన్లకై సెల్ నెంబర్ 9059025636 కు గాని 9492004463 కి గాను తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు నేర్పించేటట్లు సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

# ఇంటర్ లో 'గురుకుల' విద్యార్థుల ప్రతిభ

## - అగ్ర స్థానంలో పలమనేరు బాలికలు



**చిత్తూరు , ఏప్రిల్ 16 (మనసులో మాట):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో చిత్తూరు జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 4 గురుకుల కళాశాలల్లో సీనియర్ ఇంటర్ విద్యార్థులు 93.5 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. జిల్లాలోని రామకుప్పం (బాలురు), చిత్తూరు (బాలికలు), పలమనేరు (బాలికలు), కుప్పం (బాలికలు) గురుకులాల నుంచి సీనియర్ ఇంటర్ పరీక్షలకు మొత్తం 219 మంది విద్యార్థులు హాజరుకాగా, 204 మంది ఉత్తీర్ణులయ్యారు. హాజరైన వారు 219 మంది. ఇందులో బాలురు: 67 మంది, బాలికలు: 152మంది. ఉత్తీర్ణులైన వారు 204 మంది. ఇందులో బాలురు: 62 మంది, బాలికలు: 142మంది. ఉత్తీర్ణత 93.5 శాతం. పాఠశాలల వారీగా ఉత్తీర్ణత శాతం పరిశీలిస్తే.... చిత్తూరు (బాలికలు): 96 శాతం, పలమనేరు (బాలికలు): 96 శాతం, రామకుప్పం (బాలురు): 93శాతం, కుప్పం (బాలికలు): 89శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో చిత్తూరుకు చెందిన పి.హిందు 978 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, కుప్పంకు చెందిన ఎం.రమ్యరత్నమ్మ 963 మార్కులతో ప్రతిభ చాటారు. ఎంపీసీలో చిత్తూరు విద్యార్థిని డి.దివ్య 976 మార్కులతో టాపర్‌గా నిలిచారు. కుప్పంకు చెందిన వి.సుభాషిణి 959 మార్కులు, రామకుప్పంకు చెందిన ఎం.ఎస్.రవి 959 మార్కులు సాధించారు. సీఈసీలో పలమనేరుకు చెందిన బి.రంజిత 964 మార్కులతో రాణించారు. ఇక జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొత్తం 227 మంది విద్యార్థులు హాజరుకాగా 182 మంది (80శాతం) ఉత్తీర్ణత సాధించారు. సీఈసీ విభాగంలో పలమనేరుకు చెందిన ఎస్.మేఘన 485, ఎంఈసీలో ఏం.ఎస్.సునీత 473, ఎంపీసీలో కుప్పంకు చెందిన కే. రాజేశ్వరి 463 అత్యుత్తమ మార్కులు సాధించారు. పలమనేరు బాలికల గురుకులం జూనియర్ ఇంటర్‌లో 98 శాతం ఉత్తీర్ణతతో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా సమన్వయకర్త ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి వెనుక కృషి చేసిన ఉపాధ్యాయులను, ప్రిన్సిపాళ్లను హృదయపూర్వకంగా అభినందించారు.

# అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## - ఫైర్ ఆఫీసర్ నరసింహులు



**ధర్మవరం ఏప్రిల్ 16 (మనసులో మాట)** అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ నర్సింలు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా అగ్నిమాపక వారోత్సవాల్లో మూడవరోజు మండల పరిధిలోని గొట్లూరు గ్రామం శివయ్య కాంప్లెక్స్ చేనేత కార్మికుల ఇళ్లల్లో జరిగే వివిధ రకాల అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. గ్యాస్ సిలిండర్లు లీక్ అయినప్పుడు ఫైర్ అయినప్పుడు జరిగే ఆయిల్ ఫైల్స్ ఎలక్ట్రికల్ ఫైర్లపైన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం కరపత్రాల ద్వారా కూడా అవగాహన కల్పించామన్నారు. తదుపరి అగ్ని ప్రమాదాల యొక్క ప్రాముఖ్యత గూర్చి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



## మున్సిపల్ వార్డుల విభజనలో ఎస్సీలకు 7, ఎస్టీలకు 1 వార్డు

# కేటాయించాలి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్.**

**ధర్మవరం ఏప్రిల్ 16 (మనసులో మాట)..** మున్సిపల్ వార్డుల విభజనలో ఎస్సీలకు 7 ఎస్టీలకు ఒకటి వార్డు కేటాయించాలని కాంగ్రెస్ నాయకుడు తుంపర్తి పరమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వార్డుల పునర్విభజన జరగాలని ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.
పట్టణంలో దళితుల ఆత్మగౌరవ ప్రతీక అయిన అంబేద్కర్ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే స్థలాన్ని కేటాయించాలని కోరారు. జ్వాలాపురం లక్ష్మీనరసింహస్వామి వారి భూమిలోని సర్వే నంబర్ 555-07, 09 పరిధిలో ఉన్న 11.55 సెంట్ల స్థలం భవన నిర్మాణానికి ఎంతో అనువైనదని, అధికారులు ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.గత రెండేళ్లుగా మున్సిపాలిటీలో నిధుల వినియోగం అస్తవ్యస్తంగా ఉందని, ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతోందని ఆయన ఆరోపించారు. ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ప్రభుత్వం వెంటనే మున్సిపల్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పర్యటనల పేరుతో రోడ్లపై సున్నం చల్లడం వల్ల వాహనదారులు, బాటసారులు కళ్ల మంటలతో, శ్వాస ఇబ్బందులతో అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఆడంబరాల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని అధికారులను హెచ్చరించారు. మున్సిపల్ వార్డుల పునర్విభజనలో ఎస్సీలకు 7 వార్డులు, ఎస్టీలకు 1 వార్డు కేటాయించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఘనంగా సన్మానం



**పలమనేరు ఏప్రిల్ 16 ( మనసులో మాట):** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన గవర్నమెంట్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఘన సన్మానం చేశారు.పలమనేరు గవర్నమెంట్ కాలేజీలో,ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన, మొదటి బైపిసి విద్యార్థులైన లిఖిత, మౌనిక, జయంతి విద్యార్థులకు గురువారం పలమనేరు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్ రావు, వారి టీమ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీకి వెళ్లి, చిరు సత్కారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కన్నయ్య, లెక్చరర్ లు శ్రీనివాసులు, సుధారాణి,స్వాతి, హేమ, ప్రియ, వెంకటరమణ పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు, అక్రమ అడ్మిషన్లు నిర్వహించే రిషి, రఘు మేడ్జ్ పాఠశాల

# యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి..

**- ఎస్ఎఫ్ఐ, వైయస్సార్ ఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు**



**ధర్మవరం ఏప్రిల్ 16 (మనసులో మాట)..** రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న రఘు మేడ్జ్ పాఠశాల , రిషి పాఠశాల యాజమాన్యాలు ఎంతో స్వేచ్ఛగా పాఠశాల ముందు అడ్మిషన్ నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ, వైయస్సార్ ఎస్ యు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఆధ్వర్యంలో ధర్మవరం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, వైయస్సార్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు పూరషోత్తం, అమర్నాథ్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐజిల్లా ఉపాధ్యక్షులు రావులచెరువు సురేష్ మాట్లాడుతూ
నూతన పాఠశాలలు ప్రచారాలు ఫ్లెక్సీల ద్వారా సోషల్ మీడియా కరపత్రాలు ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు అని, మరోవైపు రిషి పాఠశాల కనీసం 8,9,10 తరగతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేనప్పటికీ ధర్మవరం విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తూ మాకు మా పాఠశాలకు 8,9,10 తరగతులు నిర్వహించడానికి ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్నాయి అని తప్పుడు వాగ్దానాలు చేస్తూ అక్రమంగా అడ్మిషన్లు నిర్వహించడం చాలా దారుణమన్నారు. మరోవైపు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేనప్పటికీ ధర్మవరం పట్టణంలో ఫ్లెక్సీ ల ద్వారా మా పాఠశాలలో చేరండి సైనిక్ నవోదయ వగైరా వగైరా సౌకర్యాలు ఉన్నాయంటూ తప్పుగా ప్రచారం ద్వారా అడ్మిషన్లు నిర్వహించి రఘు మేడ్జ్ పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తోందని తెలిపారు. కావున,తమరు ఈ పాఠశాలను తక్షణం పర్యవేక్షణ చేసి ధర్మవరం పట్టణంలో వెలసిన ఈ రెండు పాఠశాలలకు సంబంధించి ఫ్లెక్సీలు ఇతర హోల్డింగ్స్ వాటిని తక్షణం తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ ధర్మవరం తాసిల్దార్ సురేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఈ పాఠశాలలపై మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనాథ్ అమౌంట్ బాలాజీ గోవర్ధన్ వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు వివేక్ విగ్నేష్, పండు తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స కేంద్రాలపై ఆకస్మిక దాడులు..

**- తాసిల్దార్ సురేష్ బాబు.**



**ధర్మవరం ఏప్రిల్ 16 (మనసులో మాట)..** పట్టణంలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలపై తాసిల్దార్ సురేష్ బాబు, యూపీహెచ్సి వైద్యాధికారి వేదంబిక లు ఆకస్మిక దాడులను నిర్వహించారు. తనిఖీ సమయంలో పలువురు ప్రథమ చికిత్స కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు పూర్తిగా గుర్తించడం జరిగింది. ప్రథమ చికిత్స కేంద్రాలకు రోగులకు సైలెన్సు పార్టీలు ఎక్కించడము, స్టెరాయిడ్ ఇంజక్షన్ వేయడం వంటివి చేయకూడదని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు. కేవలం రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించి మెరుగైన వైద్యం కోసం రోగులను వెంటనే గుర్తింపు పొందిన ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించడం జరిగింది అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన సదరు కేంద్రాల నిర్వహకులపై వైద్యాధికారి వేదాంబికా అక్కడికక్కడే నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాడం ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. అర్హత లేకుండా ఇన్ పేషెంట్లను చేర్చుకోవడం నిషేధిత మందులు వాడటం చట్టరీత్యా నేరమని అధికారులు స్పష్టం చేశారు. తనిఖీ కార్యక్రమములో రెవెన్యూ పోలీస్, వైద్య శాఖ సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# ఎం.వి.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**పలమనేరు ఏప్రిల్ 16( మనసులో మాట):** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సర ఫలితాలలో సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో సీఈసీ విభాగంలో మౌనిక 491/500, పద్మ శ్రీ 489/500, సుమ 484/500, అదేవిధంగా ఎం ఇ సి పల్లవి491/500, జాహ్నవి488/500, సాయి చరణ్ 486/500, సుమన్య 487/500, ఎంపీసీ విభాగంలో వి.దీపిక462/470, శ్రీనిధి462/470, దీక్షిత461/470, బైపిసి ఎన్. భావన446/455, పి.సాయి గణేష్433/455, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమైన మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో దేవి శ్రీ988/1000, తరుణ్987/1000, చరణ్986/1000, బైపీసీ విభాగంలో హారికా రెడ్డి 987/1000, ఇక్రా 984/1000, త్రాఫిక్980/1000, సి ఈ సి విభాగంలో మనీషా977/1000, ఎం ఈ సి విభాగంలో కె. కీర్తి962/1000, కూడా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాలలో ఐదు స్థానాలలో ఒకరుగా నిలవడం జరిగిందన్నారు. ఎంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను వారికి సహకరించిన అధ్యాపకులను తల్లిదండ్రులను కళాశాల కరస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి, ప్రిన్సిపల్ లక్ష్మీ సుధా, అధ్యాపక బృందం అభినందించారు.

# ధర్మవరం పట్టణంలో సోషల్ మీడియా విభాగం సమావేశం



**ధర్మవరం ఏప్రిల్ 16 (మనసులో మాట,)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు 7వ మరియు 10వ వార్డుల సోషల్ మీడియా విభాగానికి చెందిన కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం వార్డు ఇంచార్జ్ సమక్షంలో జరిగింది. సమావేశంలో మాట్లాడిన నాయకులు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. రైతులు, యువత, విద్య, ఆరోగ్య రంగాలలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అలాగే, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో జరిగిన అభివృద్ధి పనులను కూడా ప్రస్తుత ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకుంటోందని పేర్కొన్నారు.అదేవిధంగా, అధికార పార్టీ నాయకులు జగన్ మోహన్ రెడ్డి పై అనవసర ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అన్యాయాలు, దౌర్జన్యాలను ప్రతి ఒక్కరికీ సోషల్ మీడియా ద్వారా చేరవేయాలని సమావేశంలో నిర్ణయించారు.త్వరలో ధర్మవరం పట్టణంలోని మొత్తం 40 వార్డుల సోషల్ మీడియా సభ్యులతో కేతిరెడ్డి అధ్యక్షతన మరో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి గడ్డం వరలక్ష్మి, ఇంచార్జ్ గడ్డం రంగా, 10వ వార్డు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్, వార్డ్ ఇంచార్జ్ పెనుజూరు నాగరాజు, సోషల్ మీడియా టౌన్ ప్రెసిడెంట్ జక్కా భార్గవ్, అల్లాడి ప్రవీణ్, హరికృష్ణ, రాజశేఖర్ రెడ్డి, చెన్నారెడ్డి, చంద్రమౌళి, రవీంద్ర రెడ్డి, గోపాల్ రెడ్డి, గిరక నాగార్జున, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యకర్తల సమీక్ష సమావేశం




**పలమనేరు ఏప్రిల్ 16 ( మనసులో మాట):** ఆరోగ్య కార్యకర్తల నెలవారి సమీక్ష సమావేశం సబ్ యూనిట్ ఆఫీసర్ కెసి జయశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా కీటక జనిత వ్యాధులు అనగా దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా చికున్ గున్యా డెంగ్యూ బోదకాలు మెదడు వాపు జ్వరాల గురించి అవగాహన కల్పించినారు. గ్రామాలలో తిరుగునప్పుడు పై వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా ఆదేశించినారు. కలుషితమైన నీరు ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు టైఫాయిడ్ పచ్చకామెర్లు అతిసార మొదలైన వ్యాధుల గురించి అవగాహన కల్పించినారు. గ్రామాలలో తిరిగినప్పుడు ముఖ్యముగా పైప్ లైన్ లీకేజెస్ గుర్తించి పంచాయతీ సెక్రెటరీ, వార్డు సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి వాటిని అప్పటికప్పుడు అరికట్టడం ద్వారా నీటి ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చును అంతేకాకుండా ఓవర్ హెడ్ ట్యాంకులు క్లీనింగ్ క్లోరినేషన్ జరిగేటట్లు చూడవలసినదిగా ఆదేశించారు. అంతేకాకుండా ఈ సమావేశంలో కీటక జనిత వ్యాధుల గురించి కరపత్రికను సబ్ యూనిట్ ఆఫీసర్ కెసి జయశంకర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆరోగ్య కార్యకర్తలు రాజారెడ్డి, బలరాం, యరపరెడ్డి, వెంకటరమణ, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు

# పలమనేరు గళం.. బుల్లెట్ వేగం!

## నేడు పలమనేరులో బుల్లెట్ ట్రైన్ సాధన మహా ర్యాలీ



**పలమనేరు ఏప్రిల్ 16 ( మనసులో మాట):** అభివృద్ధి కోసం కదం తొక్కనున్న సర్వజన శ్రేణులు ప్రభుత్వాలు స్పందించే వరకు పోరాటం ఆగదు: పి పి ఎస్ నేతలు పలమనేరు ప్రాంత ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ, చెన్నై-బెంగళూరు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో పలమనేరును విడదీయలేని భాగంగా మార్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలో భారీ ఎత్తున 'బుల్లెట్ ట్రైన్ సాధన మహా ర్యాలీ' నిర్వహించనున్నారు. పలమనేరు పరిరక్షణ సమితి ( పి పి ఎస్) నేతృత్వంలో జరగనున్న ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరావాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్జీఓ హోంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ర్యాలీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు.అన్యాయాన్ని సహించబోం..ఈ సందర్భంగా పి పి ఎస్ అధ్యక్షులు టి.ఎల్. నరసింహులు, ప్రధాన కార్యదర్శి వి. నారాయణ మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హై-స్పీడ్ రైలు కారిడార్‌లో పలమనేరు వంటి కీలక రెవెన్యూ డివిజన్‌ను విస్మరించడం ప్రాంతీయ వివక్షేనని మండిపడ్డారు. రామాపురం - కోలార్ మధ్య 80 కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ, వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన పలమనేరులో స్టాప్ ఇవ్వకపోవడం వల్ల ఇక్కడి విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, రైతులు, పారిశ్రామికవేత్తలు గొప్ప అవకాశాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. జపాన్ వంటి దేశాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక స్టేషన్ ఉంటుందని, అదే సూత్రాన్ని ఇక్కడ కూడా పాటించి పలమనేరుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అందరూ కదలాలి.శుక్రవారం ఉదయం 9:30 గంటలకు మిట్టపైన గల ఎన్జీఓ హోం నుండి ప్రారంభమయ్యే ఈ ర్యాలీ జవిలి వీధి,బజార్ వీధి, గంగమ్మ గుడి వీధి మీదుగా సాగి నెహ్రూ విగ్రహం సర్కిల్ వద్ద బహిరంగ సభతో ముగుస్తుంది.ఈ పోరాటంలో రైతులు,మహిళా సంఘాలు,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వైద్యులు, ఉపాధ్యాయులు, కార్మికులు, విద్యార్థులు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. పలమనేరు గళాన్ని ఢిల్లీ, అమరావతి పాలకులకు వినిపించేలా ఈ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పి పి ఎస్ నాయకులు విజయకుమార్ రెడ్డి, పొన్ముడి, వెంకట్, రెడ్డెప్ప నాయుడు, రామచంద్ర, జీలు భాయ్, శ్రీపురం సీతారామయ్య, విజయకుమార్, నిసార్, సురేంద్ర, సాంబయ్య, జగన్నాథం, శేఖర్, వెంకటేశ్వర్లు, మురళి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**పలమనేరు ఏప్రిల్ 16( మనసులో మాట):** వ్యవసాయ కార్యాలయము నందు శిక్షణ కార్యక్రమం ఈ సి ఆర్ పి, ఎఫ్ ఎం టి ఎస్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండలంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందికి, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి, జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ అధికారి సంధ్య చే శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో మాస్టర్ ట్రైనర్గా ఉన్న రాజమ్మచే డ్రాప్ ప్రూఫ్ మోడల్ ప్రీ మాన్సూన్, ట్రై సోయింగ్, ఆఫ్ మూన్ మోడల్, ఏ గ్రేడ్ మోడల్ వంటి వ్యవసాయ పద్ధతులపై సిబ్బందికి అవగాహన కల్పించడమైనది. రైతులు మేలైన ప్రకృతి సేద్య విధానాలను అవలంబిస్తే భూమి నీరు సంరక్షణతో పాటు ఆరోగ్యకరమైన పంట సాగుకు తద్వారా సహజ సిద్ధమైన ఆహారం లభిస్తుందని సిబ్బందికి తెలియజేశారు. ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం, ద్వారా, భూసారం కాపాడవచ్చునని వివిధ కషాయాల ద్వారా పంటల్లో ఉన్న చీడపీడల నివారణకు సహకరించే పద్ధతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ కేంద్రం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన



**వెంకటగిరి ఏప్రిల్ 16(మనస్సులో మాట ):** వెంకటగిరి పట్టణంలోని త్రిభుని సెంటర్ అపార్ట్మెంట్ నందు అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణపై స్టేషన్ ఫైర్ అధికారి నారాయణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట గదిలో గ్యాస్ లీకేజ్ అయిన, కరెంటు సప్లై అధికంగా వచ్చి వైర్ లో మంటలు వచ్చినా చాకచక్యంగా కరెంటును నిలిపివేయాలని అపార్ట్మెంట్లోని ప్రజలకు ప్రమాదాల నివారణ ఎలా చేయాలో కళ్ళకు కట్టినట్లు చూపించారు. గ్యాస్ లీకేజ్ అవగానే అధైర్పడకుండా చాలా జాగ్రత్తగా తడి జనుమ గోతంతో సిలిండర్ పి కప్పి మట్లర్పొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





## గూడూరు ఎమ్మెల్యే డా.పాశం సునీల్ కుమార్‌ను ఘనంగా సన్మానించిన పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ**

**- సేవాగుణం కలిగిన నాయకుడికి సముచిత స్థానం లభించిందంటూ హర్షాతిరేకాలు**

**- భవిష్యత్తులో సునీల్ కుమార్‌ను మంత్రిగా చూడాలన్నదే మా ఆకాంక్ష**

**నెల్లూరు బ్యూరో (మనసులో మాట ) ఏప్రిల్ 16:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియమితులైన నేపథ్యంలో కోట మండలం గూడలి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం గూడూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో పాశం సునీల్ కుమార్‌ను కలిసిన వెంకటకృష్ణారెడ్డి ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, పూలమాల వేసి అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పల్లెమల్లు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే తమ అభిమాన నేత సునీల్ కుమార్‌కు పార్టీలో ఉన్నత పదవి దక్కడం శుభపరిణామమని పేర్కొన్నారు.డాక్టర్ పాశం సునీల్ కుమార్ మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్, ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పాశం సునీల్ కుమార్ పేద ప్రజల పట్ల అపారమైన సేవాభావం కలిగిన నాయకుడని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని కొనియాడారు. కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం తపించే పొలిటికల్ లెజెండ్ పాశం సునీల్ కుమార్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా భవిష్యత్తులో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ను మంత్రి పదవిలో చూడాలన్నదే తనతో పాటు గూడలి గ్రామ ప్రజలందరి బలమైన ఆకాంక్ష అని ఈ సందర్భంగా వెల్లడించారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన



**పలమనేరు ఏప్రిల్ 16( మనసులో మాట):** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పలమనేరు అగ్నిమాపక కేంద్రం పరిధిలోని ఆరు గ్యాస్ ఏజెన్సీలను యాజమాన్యాలను వారి సిబ్బందిని సమాయత్నపరిచి అవేర్నెస్ అండ్ మక్ డ్రిల్ల్ నిర్వహించడమైనది.

ఈ ఏడాది నినాదం: "సురక్షిత పాఠశాలలు, సురక్షితమైన ఆసుపత్రులు అగ్ని మాపక భద్రతపై స్పృహ ఉన్న సమాజం మంటలను నివారించడానికి కలిసి పనిచేస్తాయి."వారోత్సవాల కార్యక్రమ ప్రణాళిక లో భాగంగా సౌమ్య గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్, గుడియాత్తం రోడ్, పలమనేరు వారి సహకారంతో పలమనేరు అగ్నిమాపక కేంద్రం పరిధిలో ఉన్నటువంటి 06 గ్యాస్ ఏజెన్సీల (పలమనేరు-04, పెద్దపంజాణి-01, బైరెడ్డిపల్లి-01) ల యాజమాన్యం, సిబ్బంది మరియు పట్టణ ప్రజలతో కలసి ఎల్పిజి గ్యాస్ ల నిర్వహణ రక్షణ చర్యలు, వాటి నిలువ, ప్రజలకు దానిపైన అవగాహన కలిగించాలని గ్యాస్ ఏజెన్సీ సిబ్బందికి, యాజమాన్లకు తెలియపరచి, తద్వారా గ్యాస్ డెలివరీ అయ్యే సందర్భంలో ప్రజలకు గ్యాస్ ఫైర్ల యందు అప్రమత్తత కలిగి ఉండే విధంగా, ముందస్తు అప్రమత్తత చర్యలు, నివారణ చర్యలను తెలియపరచడం జరిగింది. అగ్ని ప్రమాదాలను నివారించడం ద్వారా తమ, ధన, ప్రాణ నష్టాలను నివారించి జాతీయ భద్రత దేశాభివృద్ధికి ప్రజలు తోడ్పడతారని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది మరియు మక్ డ్రిల్ల్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాము నిర్వహించడమైనది. వాల్ పోస్టర్స్ కరపత్రముల పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పి మనోగరన్, అగ్నిమాపక కేంద్రాధికారిఎం. నరేష్,సి.సుమన్, లీడింగ్ ఫైర్ మాన్, సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు.

# మండల అధికారులతో సమీక్ష సమావేశం.. తహసిల్దార్



**వెంకటగిరి ఏప్రిల్ 16 (మనసులో మాట):** తిరుపతి జిల్లా మండల రెవెన్యూ తాసిల్దార్ మరియు మండల మెజిస్ట్రేట్ శిరీష గురువారం తన సిబ్బందితో సమీక్ష సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు పట్టిన ఆమె ఆయా పంచాయతీలో ఉన్న రెవెన్యూ భూ సమస్యలపై గ్రామ రెవెన్యూ అధికారులతో చర్చించారు.గతంలో జరిగిన వే సర్వేలు ప్రస్తుతం జరుగుతున్న పై సమీక్షించి పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా పంపిణీ చేసే ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం వలివేడు, అమ్మపాలెం సంబంధించిన రైతు వారి పాస్ పుస్తకాలను పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మన ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా కృషిచేసి ప్రజలకు అసౌకర్యం కలవకుండా పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విష్ణు, మండల సర్వేయర్ రాజగోపాల్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, గ్రామ రెవెన్యూ అధికారులు సచివాలయ సర్వేలు పాల్గొన్నారు.

# అనధికార లేఔట్లను క్రమబద్ధీకరించుకోండి

**-మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు**



**గూడూరు-మనసులో మాట (ఏప్రిల్ 16):** రాష్ట్ర ప్రభుత్వం అనధికార లేఔట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డెవలప్మెంట్ విభాగము జీవో నెంబర్ 134 ప్రకారం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుఓ సూచించారు. గూడూరు రెండు పట్టణంలోని ఎగువ వీరారెడ్డిపల్లి రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 1810 ఏ, బీ,సీ 1811ఏ, బి1,బి2,బి3సి 1812 -1, 1ఏ విస్తీర్ణంలో ఏ .5.14 సెంట్లలో అనధికారికంగా వేసిన లేఔట్ ను ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 134 ప్రకారం క్రమబద్ధీకరించుకున్నారని కమిషన్ తెలిపారు. గూడూరు పట్ల పరిధిలోని ప్రజలు 30-06-2025 వరకు వేసిన అనధికార లేఅవుట్లు ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం క్రమబద్ధీకరించుకోవాలని ఆయన తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి ని, కుటుంబ సభ్యులను దూషించిన నేరం పై

# స్టాండప్ కమెడియన్ అనుదీప్ కటికాలను అరెస్ట్ చేసిన పోలీసులు

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 16..** రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ నిఉప ముఖ్య మంత్రి అన్నా కుమార్తె నిహారిక గురించి వ్యక్తిగతంగా దూషించిన స్టాండప్ కమెడియన్ అనుదీప్ కటికాల పై కేసు నమోదు చేసి కాకినాడ లో పోలీసులు అరెస్ట్ చేసారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవన్న జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్

అనుదీప్ కటికాల తన స్టాండప్ కామెడీ షో లో ఇటీవల ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గురించి వారి కుటుంబ సభ్యురాలు నిహారిక గురించి అనుచితంగా, కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం జరిగినది. ఈ వ్యాఖ్యలు వారి వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే స్వభావం కలిగి ఉండటంతో, కాకినాడ జనసేన కార్యకర్త బడే వెంకటకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు పై కాకినాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయటం జరిగింది.

కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం ఈ కేసు ను సీరియస్ గా తీసుకొని కాకినాడ జిల్లా పోలీసులు ఏప్రిల్ 16 వ తేదీ న ముద్దాయి అరెస్ట్ చేసి జె ఎఫ్ సి ఎం కోర్టు కాకినాడ లో హాజరు పర్చడం జరిగింది .మహిళల గురించి అవమానకరంగా మాట్లాడటం చట్టపరంగా శిక్షార్హం అవుతుంది.

సోషల్ మీడియా, స్టేజ్, పబ్లిక్ ప్లాట్‌ఫార్మ్ ఏదైనా కావొచ్చు చట్టం అందరికీ ఒకటే స్వేచ్ఛా భావ ప్రకటన హక్కు ఉన్నప్పటికీ, అది అపరిమితమైనది కాదన్నారు.

ప్రజలు, ముఖ్యంగా కళాకారులు, సోషల్ మీడియా వినియోగదారులు ప్రజా వేదికల పై మాట్లాడే వారు స్టాండప్ కామెడీ అనేది ప్రజలకు వినోదాన్ని అందించే ఒక కళారూపం, అయితే ఆ వినోదం సామాజిక బాధ్యతతో, మర్యాద పూర్వకంగా చట్టపరమైన పరిమితుల్లో ఉండాలి, నవ్వులు వస్తున్నాయనే కారణంతో, ఎవరి వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే విధంగా, అవమానంకరంగా మాట్లాడటం చట్టపరంగా అనుమతించ బడదన్నారు .

తమ మాటల ప్రభావాన్ని గమనిస్తూ ఇతరుల గౌరవాన్ని కాపాడుతూ చట్టపరమైన పరిమితులను పాటిస్తూ వ్యవహరించాలి లేకపోతే, ఇలాంటి అనుచిత వ్యాఖ్యలపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పోలీస్ తెలిపారు.